శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీవైకుంఠ స్తవ వివరణమునకు పీఠిక.

శ్రీమద్రామానుజులు, క్రిమికంఠ చోళుని దురాగతముల విజృంభణ సమయమున తిరునారాయణ పురమునకు వెళ్ళి యచట కైంకర్య నిర్వాహములను నిర్వర్తించు సమయమున కూరేశులు చోళుని మూలముగా కన్నులను పోగొట్టుకొని శ్రీరంగమునకు వేంచేసిరి. శ్రీరంగమందు శ్రీరామానుజుల సంబంధులను చోళరాజు సేవకులు పలు విధములుగా బాధించుచుండుట వలన, 'శ్రీరంగ నగరము నిష్కంటకమగువరకును మనమిప్పుడు నివసింపరాదు" అని భావించిన కూరేశులు, శ్రీరంగమునుండి బయలుదేరి "తిరుమాలిరుంశోలై" దివ్యక్షేత్రమందు కొంత కాలము నివసింపదలచి వేంచేయు సమయమున దారిలో భగవద్గుణానుభవములవలనను, ఆ అనుభవము వలన ఏర్పడిన ప్రీతి ప్రేరేపింపగా వాచిక కైంకర్యముతో తమ మనోవైకల్యమును దిద్దుకొనదలచినారు. సర్వేశ్వరుని స్వరూప రూప గుణ విభూతులను విశదముగా అనుభవించి, ఆ అనుసంధాన పరీవాహ రూపమైన స్తోత్రములను అనుగ్రహింపబూని, మున్నందు శ్రీవైకుంఠస్తవమును అనుగ్రహించినారు. ఇది పూర్తియైన పిదప "అతిమానుషస్తవము"ను అనుగ్రహించిరి. తరువాత తిరుమాలిరుంశోలై దివ్యక్షేత్రమునకు చేరి "సుందరబాహుస్తవము"ను కృపచేసినారు. పిదప చాల దినంబులు కడచిన పిమ్మట చోళరాజు క్రిమికంఠుడై మరణించిన పిదప శ్రీమద్రామానుజులు తిరునారాయణపురమునుండి శ్రీరంగమునకు వేంచేసిరి. అపుడు వారి నియమనమును బట్టి "వరదరాజస్తవము"ను కృపచేసిరి. ఈ నాల్గు స్తవములకు పిదప "శ్రీస్తవము"ను అనుగ్రహించిరి. పంచరత్నములుగా ప్రసిద్ధములైన ఆళ్వాను రచనలకు 'పంచస్తవము'లని పేరు వచ్చినది.

స్వాచార్య-పరమాచార్య స్తుతి పూర్వకముగా గ్రంథరచన మొదలిడు సంప్రదాయము. ఆళవందార్-భట్టర్ మొదలైన వారు అట్లే స్తోత్రగ్రంథములను కృపచేసిరి. ఇందును ఆచార్య స్తుతులును ఇంకను గ్రంథారంభమునకు వలసిన చిహ్నములును, అట్లే అమరియున్నవి. సుందరబాహుస్తవమునకు తరువాతనే వరదరాజస్తవమవతరించినదను విషయము గురుపరంపరా ప్రభావములందు చెప్పబడినది. ఈ స్తవములందు అర్థాలంకారములు-శబ్దాలంకారములు-భావగాంభీర్యము-అర్థపౌష్కల్యము-చాల అమరియున్నవి. శ్రీ ఆళ్వారుల శ్రీసూక్తులందు తెలివిగా మూలముగనే తెలియదగు అనేకాంశములందున్నవి. ఉపనిషద్భాష్యము-శ్రీభాష్యము-మొదలైన వేదాంత గ్రంథములను శ్రీరామాయణము-శ్రీభాగవతము-శ్రీవిష్ణుపురాణము మొదలైన ఇతిహాస పురాణములను-దివ్యప్రబంధ వ్యాఖ్యానములను-తేటతెల్లముగా అనుభవించిన ఆనందము-అర్థరసము-భగవద్భక్తి-ధర్మరుచి-మనోనైర్మల్యము-దేహపరిశుద్ధియు-ఐహికాముష్మిక ఫలసిద్ధియును అన్నియును ఈ పంచస్తవముల అర్థానుసంధానము మాత్రముననే యెవరూడనన్నియును భగవద్రసికులందరు, వీనియనుసంధానము వలననే వైశిష్ట్యపత్య సిద్ధియును సంభవించును. పున్తి

ఈ శ్రీవైకుంఠస్తవమందలి ప్రమేయము. పరమపదమందు శ్రీదేవీ సమేతుడై (పరవాసుదేవుడై) నిరతిశయానంద నిర్భరితమైన యానగరమునందు నిత్యులను ముక్తులను సేవించుచుండును. ఆస్వామి యొక్క వైభోగము గా నుండుటను ఈ స్తవమందు అనుసంధించిరి. అందువలన ఈ స్తవమునకు శ్రీవైకుంఠస్తవము, అని పేరు వచ్చినది. ఆ పరనాడునందలి వైభవములను విపులముగా వర్ణించి, ఆ యందమైన లోకమందు తాము సేవింపవలయునని ఆశపడియుండుటను ఈ స్తవమందు తెలిసికొనవచ్చును. సర్వేశ్వరుడు శాస్త్రములను అనుగ్రహించి యిచ్చినాడు. ఆ శాస్త్రములలో ప్రధానమైనది వేదము. ఆ వేదముల యర్థములను వైదికులు, న్యాయ-స్మృతి-ఇతిహాస పురాణాదులచేత ఉపబృంహితములనుగా చేసి (కలిపి వివరించి) తెలిసికొనుచున్నారు. ఇతరులు, వేదబాహ్యులై, కుదృష్టులై, తెలిసికొనక నశించుచుందురు. శాస్త్రముల యర్థమును తెలిసికొనుటకు భగవద్భక్తియే ప్రధాన సాధనము. శ్రీమన్నారాయణుడే, వేదవేద్యుడగుటవలన అతడే పరమాత్మ యనుట సిద్ధము. జగత్తుకు కారణముగా నుండుటగాని ఈ యంతర్యామియై యుండుటగాని అన్నియును శ్రీమన్నారాయణునికే తగినది. అట్టివాడు ఉభయ విభూతి నాథుడు, అని అనుగ్రహించినారు. "యద్వైష్ణవం హి పరమం పదం ఆమనన్తి" అనెడి నలుబది యొకటవ శ్లోకము మొదలు పరమపదమును వర్ణింపబూనుచున్నారు. ఈ స్తవమంతయును వసంతతిలకావృత్తము, తనియను రెండవది చివరది మందాక్రాంతావృత్తము,

ఇది సంస్కృతాధ్యయనము చేయువారికై ప్రతిపదార్థము, పదవిభాగము- ఆకాంక్ష, శబ్దరూప సంధి సమాసములను భావములను తెలుపుచు వ్రాయబడినందువలన ఎక్కువగా విస్తృతమైనది. పాఠకులనుగ్రహింపవలెను. ముఖ్యమైన యంశాన్నదానే గ్రహించుట జరిగినది. సంస్కృత వ్యాఖ్యానములన్నియు చాల దగ్గరగా నున్నందున శ్రీ-ఉ.వే. శ్రీమాన్ మహావిద్వాన్ ప్రతివాది భయంకర అణ్ణంగరాచార్యస్వామి వారు అనుగ్రహించిన ద్రావిడ వ్యాఖ్యతో యుండినను అనుసరించబడినది.

— కో.ఇ. తిరు వేంకట రామానుజాచార్యులు,

(గ్రంథము చివర వ్రాయవలసిన పద్యము)

తిరు వైకుంఠ స్తవమున
సరసి పదవిభాగ- సుర్థ- మాకాంక్షయు ద
త్పరశబ్ద సమాసాలం
కరణము- ఛందస్సు- భావ గాంభీర్యములన్
తిరు వేంకట రామానుజ
వరకౌశిక బాలకృష్ణ వ్రాసె తెలుగునన్.

శ్రీ మతే రామానుజాయ నమః

శ్రీ వైకుంఠ స్తవము

(కూరత్తాళ్వాన్ తనియన్) శ్రీ వత్సచిహ్న మిశ్రేభ్యో నమ ఉక్తి మధీమహే।
యదుక్తయ స్త్రయీకంఠే యాంతి మంగళసూత్రతాం॥

పదవిభాగము. శ్రీవత్సచిహ్నమిశ్రేభ్యః, నమః ఉక్తిం, అధీమహే, యదుక్తయః, త్రయీ కంఠే, యాంతి, మంగళసూత్రతాం.

అర్థము. యదుక్తయః = ఏ కూరత్తాళ్వానుల శ్రీసూక్తులు, త్రయీకంఠే = వేదములనే కన్య యొక్క కంఠమందు మంగళసూత్రతాం = మంగళసూత్రముగా నుండుటను, యాంతి = పొందుచున్నవో అట్టి, శ్రీవత్సచిహ్నమిశ్రేభ్యః = శ్రీవత్సచిహ్నమిశ్రుల కొఱకు నమః ఉక్తిం = నమస్కారమను మాటను, అధీమహే = పలుకుచున్నాము

ఆకాంక్ష. అధీమహే = పలుకుచున్నాము. కే = ఎవరు? వయం = మేము (వారి ప్రబంధము ను చదువువారము) కాం = దేనిని? నమః ఉక్తిం = నమః అను మాటను, వయం, అను ప్రథమా వక్త్ర పదము నమః ఉక్తిం అను ద్వితీయాంత కర్మ పదము, అధీమహే అను క్రియాపదము ఉన్నది గనుక సకర్మక కర్తరి ప్రయోగము. కేభ్యః = ఎవరి కొఱకు? శ్రీవత్స చిహ్నమిశ్రేభ్యః = శ్రీవత్సచిహ్నమిశ్రుల కొఱకు, యాంతి = పొందుచున్నవో కాః = ఏవి? యదుక్తయః = ఏ కూరత్తాళ్వానుల శ్రీసూక్తులు. కాం = దేనిని? మంగళసూత్రతాం = మంగళసూత్రముగా నుండుటను. కస్మిన్ = దేనియందు? త్రయీకంఠే = వేదమను కన్య యొక్క కంఠమునందు.

శబ్దరూప సమానములు. (శ్రీవత్సచిహ్నమిశ్రేభ్యః) శ్రీవత్సచిహ్నమిశ్రాయ, శ్రీవత్సచిహ్నమిశ్రాభ్యాం, శ్రీవత్సచిహ్నమిశ్రేభ్యః. శ్రీవత్సచిహ్నమిశ్ర శబ్దః అకారాంతః పుంలింగః చతుర్థీ బహువచనాంతః. (నమః ఉక్తిం) నమః ఇతి ఉక్తిః నమ ఉక్తిః, తాం, నమ ఉక్తిం, సంభావనా పూర్వపద కర్మధారయము. ఉక్తిం, ఉక్తీ, ఉక్తీః. నమ ఉక్తి శబ్దః ఇకారాంత స్త్రీలింగః ద్వితీయైక వచనాంతః (అధీమహే) అధీయే, అధీవహే, అధీమహే. ఇఙ్ అధ్యయనే ఇతి ధాతోః ఆత్మనేపది లట్ ఉత్తమ పురుష బహువచనాంతః. (యదుక్తయః) యస్య ఉక్తయః యదుక్తయః. షష్ఠీ తత్పురుషః. ఉక్తిః, ఉక్తీ, ఉక్తయః. యదుక్తి శబ్దః ఇకారాంత స్త్రీలింగః ప్రథమా బహువచనాంతః. (త్రయీకంఠే) త్రయ్యాః కంఠః. త్రయీకంఠః తస్మిన్, త్రయీకంఠే. త్రయీకంఠే, త్రయీకంఠయోః, త్రయీకంఠేషు, త్రయీకంఠ శబ్దః అకారాంతః పుంలింగః సప్తమ్యేక వచనాంతః. (యాంతి) యాతి, యాతః, యాంతి, యా ప్రాపణే ఇతి ధాతోః పరస్మైపది లట్ ప్రథమ పురుష బహువచనాంతః. (మంగళసూత్రతాం) మంగళసూత్రస్య భావః మంగళసూత్రతా, తాం, మంగళసూత్రతాం. సూత్రతాం, సూత్రతే, సూత్రతాః. మంగళసూత్రతా శబ్దః ఆకారాంత స్త్రీలింగః ద్వితీయైక వచనాంతః.

లంకారము. త్రయీ, ఉపనిషత్తులందలి వాక్యములతో కన్యకగా రూపముగా భావించి ప్రపత్తి సూక్తుల యుక్తులను మంగళసూత్రముగా భావించుట వలన రూపకాలంకారము.

భావము. వేదమనెడు 'త్రయీ' అనునది సామాన్యార్థము. ఉపనిషత్తు అంగపదము, త్రయీ అనునది ఒక కన్యగా రూపము చేసి ఆ కన్య యొక్క కంఠమందు కూర్చబడిన శ్రీసూక్తులను మంగళసూత్రముగా చెప్పియున్నారు. ఆ శ్రీసూక్తులను అనుగ్రహించిన కవీశులకు నమస్కారము చేయుచున్నాము. ఈ భావము. వివాహమును సూచించునది మంగళసూత్రము. శ్రీ త్రయ్యంతమునకు శ్రీమన్నారాయణుడు వేదవేద్యుడు గదా! 'వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః' అను ప్రమాణము దీనికి మూలము.

యో నిత్యమచ్యుత పదాంబుజ యుగ్మ రుక్మ
వ్యామోహతస్తదితరాణి తృణాయ మేనే,
అస్మద్గురోర్భగవతోస్య దయైకసింధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే. 1.

పదవిభాగము. యః, నిత్యం, అచ్యుత పదాంబుజ యుగ్మ రుక్మ వ్యామోహతః, తదితరాణి, తృణాయ మేనే, అస్మద్గురోః, భగవతః, అస్య, దయైకసింధోః, రామానుజస్య, చరణౌ, శరణం, ప్రపద్యే.

అర్థము. యః = ఏ రామానుజులు, నిత్యం = ఎప్పుడును, అచ్యుత పదాంబుజ యుగ్మ రుక్మ వ్యామోహతః, అచ్యుతః = సర్వేశ్వరుడైన శ్రీమన్నారాయణుని యొక్క, పదాంబుజ = పాదపద్మముల యుగ్మ = జంట యను, రుక్మ = బంగారమందలి, వ్యామోహతః = వ్యామోహము (ఆశ) వలన, తదితరాణి = ఆ భగవంతుని పాదారవిందములకంటె వేరైన విషయములను, తృణాయ మేనే = గడ్డిపోచగా తలచినారో (మనస్సులో భావించినారో) అట్టివారును, దయైకసింధోః = కృపకు ముఖ్యమైన సముద్రమై యుండువారును, భగవతః = కల్యాణగుణములు గలవారును, అస్మద్గురోః = మనకు ఆచార్యులైన, అస్య = ఈ, రామానుజస్య = శ్రీమద్రామానుజుల యొక్క, చరణౌ = శ్రీపాదములను, శరణం = శరణముగా, ప్రపద్యే = ప్రపత్తి చేయుచున్నాను.

ఆకాంక్ష. ప్రపద్యే = ప్రపత్తి చేయుచున్నాను. కః = ఎవడు? అహం = ఈ దాసుడను. కౌ = వేనిని? చరణౌ = శ్రీపాదములను, కథం = ఎట్లు? శరణం = శరణముగా, కస్య = ఎవని యొక్క? రామానుజస్య = శ్రీమద్రామానుజుల యొక్క. అహం అను ప్రథమాంత కర్తృపదము, చరణౌ అను ద్వితీయాంత కర్మపదము, ప్రపద్యే అను క్రియాపదము ఉన్నవి గనుక సకర్మక కర్తరి ప్రయోగము. రామానుజస్య కథం భూతస్య = రామానుజులెట్టివారు? అస్మద్గురోః = మనకు ఆచార్యులైనవారు, పునః కథం భూతస్య = ఇంకను ఎట్టివారు? భగవతః = కల్యాణగుణములు గలవారు, పునః కథం భూతస్య = ఇంకను ఎట్టివారు? దయై

బాగా తెలుసునాతని కాని. శ్రీమన్నారాయణుని తదితరాణి ఆ భగవంతుని పాదము
లు కంటె వేరైన విషయములను, తృణాయ మేనే అనుటవలన అచ్యుత పదాంబుజ
యుగ్మ రుక్మ వ్యామోహతః (శ్రీమన్నారాయణుని పాదపద్మయుగళంబునందలి వ్యా
మోహము వలన, కదా ఎప్పుడు నిత్యం. ఎప్పుడును కం... ప్ర
మాణములు.

శబ్ద రూప సమాసములు (యః) యః, యౌ, యే యచ్ఛబ్దః దకారాంతః పుం
లింగః ప్రథమైక వచనాంతః (నిత్యం) ఎల్లప్పుడు (అచ్యుత పదాంబుజ యుగ్మ
రుక్మ వ్యామోహతః) న చ్యవతే ఇతి అచ్యుతః, నాస్తి చ్యుతం స్వపదాత్
ఇతి అచ్యుతః. అచ్యుతస్య పదే అచ్యుత పదే, షష్ఠీ తత్పురుషము. అచ్యుత పదాం
బుజే ఇవ, అచ్యుత పదాంబుజే. ఉపమానోత్తర పద కర్మధారయము. అచ్యుత పదాం
బుజయోః యుగ్మం, అచ్యుత పదాంబుజ యుగ్మం, షష్ఠీ తత్పురుషము. అచ్యుత పదాం
బుజ యుగ్మమేవ రుక్మం, అచ్యుత పదాంబుజ యుగ్మ రుక్మం, అవధారణా పూర్వ
పద కర్మధారయము. అచ్యుత పదాంబుజ యుగ్మ రుక్మే వ్యామోహః, అచ్యుత పదాంబుజ
యుగ్మ రుక్మ వ్యామోహః. సప్తమీ తత్పురుషము. పంచమ్యాస్తసిల్, వ్యామోహతః.
అచ్యుత పదాంబుజ యుగ్మ రుక్మ వ్యామోహతః. (తదితరాణి) తస్మాత్ ఇతరాణి, తదిత
రాణి. ఇతరత్, ఇతరే, ఇతరాణి. తదితర శబ్దః అకారాంతః నపుంసకలింగః ద్వి
తీయా బహువచనాంతః (తృణాయ మేనే) మన్యకర్మణ్యనాదరే ఇతి చతుర్థీ. మేనే, మేనా
తే, మేనిరే. మన - జ్ఞానే ఇతి ధాతోః ఆత్మనేపది లిట్ ప్రథమ పురుషైక వచనం. (అ
స్మద్గురోః) అస్మాకం గురుః అస్మద్గురుః, తస్య అస్మద్గురోః. షష్ఠీ తత్పురుషము. గురోః,
గుర్వోః, గురూణాం. అస్మద్గురు శబ్దః ఉకారాంతః పుంలింగః షష్ఠ్యేక వచనాంతః (భ
గవతః) భగవతః, భగవతోః, భగవతాం, భగవచ్ఛబ్దః తకారాంతః పుంలింగః
షష్ఠ్యేక వచనాంతః (అస్య) అస్య, అనయోః, ఏషాం, ఇదం శబ్దః మకారాంతః
పుంలింగః షష్ఠ్యేక వచనాంతః. (దయైక సింధోః) దయాయాః ఏకాచాసౌ సింధు
శ్చ దయైక సింధుః. తస్య దయైకసింధోః. షష్ఠీ తత్పురుషము, సింధోః, సింధ్వోః,
సింధూనాం. దయైకసింధు శబ్దః ఉకారాంతః పుంలింగః షష్ఠ్యేక వచనాంతః (రామాను
జస్య) రామానుజస్య, రామానుజయోః, రామానుజానాం. రామానుజ శబ్దః అకారాంతః పుం
లింగః షష్ఠ్యేక వచనాంతః (చరణౌ) చరణః, చరణౌ, చరణాః, చరణ శబ్దః అకా
రాంతః పుంలింగః ద్వితీయా ద్వివచనాంతః. " పాదః పదంఘ్రిశ్చరణోఽస్త్రియామ్
ఇత్యమరః." స్వర్ణం సువర్ణం - రుక్మం, కార్తస్వరం జాంబూనద మష్టాపదోఽస్త్రియామ్ ఇత్య
మరః. (శరణం) "శరణం గృహరక్షిత్రోః" ఇత్యమరః. శరణం, శరణే, శరణాని, శరణ శబ్దః
అకారాంత నపుంసకలింగః ద్వితీయైక వచనాంతః. (ప్రపద్యే) ప్రపద్యే, ప్రపద్యావహే,
ప్రపద్యామహే. పద - గతౌ ఇతి ధాతోః ప్ర ఇత్యుపసర్గ పూర్వకాత్ ఆత్మనేపది లట్ ఉత్తమ
పురుషైక వచనాంతః.

ఛందోఽలంకారములు వసంత తిలకా వృత్తము. "ఉక్తా వసంత తిలకా, త, భ, జా జ,
గౌ గః" త గణ - భ గణ - జ గణ - జ గణములు రెండు గురువులు. రూపకాను ప్రాస
[illegible]

ఐ యున్న యున్నము. దయైకసింధువు. అనుకూల్య రూపము. రామానుజుల వైరాగ్య సంపద, కల్యాణ గుణాలిచ్చును, గురుత్వము. అనునవి బుద్ధి గనుక ఉదాత్తాలంకారము.

భావము. సుందరజామాతృముని 'శ్రీరామానుజ మునీంద్ర లబ్ధబోధః' అని వీరి అనుగ్రహించినట్లు తమ సత్తను పొందుటకు కారణమైనవారు శ్రీరామానుజులే గనుక, వారిని మొదటగా శరణము నొందుచున్నారు. లోకమందు, బంగారమందు ప్రేమ మోహము కలవారు లేరు. అందు ప్రేమ మోహముల గలవారికి వానికంటె ఇతర వస్తువులందు తృణీకారభావముండుట సహజమే కదా! అట్లే శ్రీరామానుజులందు మనస్సుంచియున్నవారు "వేదాః తృణాయ మన చతుర కాంతాను కనకేషు చ" అన్నట్లు స్వర్గము వంటి గ్రామము అంతటికిని తప్పనియట్లె శ్రీరామానుజులను ఉపదేశించినదను గాక.

వీరి ప్రేమోహమునకు కారణమైన స్వర్ణమేది యనగా, కోయిల్ - తిరుమలై - పెరుమాళ్ కోయిల్ మొదలైన దివ్యదేశములందు నిత్యసన్నిధి చేసి యున్న అర్చామూర్తులను దర్శించుచుండి అనుగ్రహించు సర్వేశ్వరుని శ్రీపాదపద్మ యుగ్మము; అను స్వర్ణము నుతప్త తేజోమయమైనది. వీరికి తత్త్వజ్ఞాన బుద్ధి వలన, తనకు పురుషుని బంగారు పాదము లందు మిక్కిలి యభినివేశము గలదు, దాని కంటెను ఇతరములైన పదార్థములను తృణీకరించియుండును. వీరి బంగారు పాదములను ఆశ్రయించినవారు, "తృణీకృత విరించాది నిరంకుశ విభూతయః। రామానుజ పదాంభోజ సమాశ్రయణ శాలినః॥" అనునట్లు సకలైశ్వర్య భోగములను తృణీకరించి యున్నవారు. వీరు కూడ ఆ యతిరాజుని పదాంబుజ యుగ్మము నందు ఆసక్తులై యున్న ఇతరములైన వస్తువుల నన్నిటిని కన్నెత్తి చూడక అనాదరించియుందురు.

(అస్మద్గురోః) అజ్ఞానాంధకారమును పోగొట్టువాడు గురువు, అనబడును. "తస్మిన్ రామానుజార్యే గురురితి చ పదం భాతి నాన్యత్ర" అని యున్నది కదా! "పుణ్యాంభోజ వికాసాయ పాపధ్వాంత క్షయాయ చ। శ్రీమాన్ ఆవిరభూద్ భూమౌ రామానుజ దివాకరః॥" అని అభినవ సూర్యులైన లుగ ప్రసిద్ధులైన శ్రీరామానుజులకు పోగొట్టరాని చీకటి యున్నదా! శ్రీవైష్ణవులందరి కాని తాదగట్టు కొని 'అస్మద్గురోః' (మన యందరి గురువు) అనుచున్నారు. 'అస్మాకం గురోః' అని విగ్రహము.

(భగవతః) జ్ఞానము - శక్తి - బలము - ఐశ్వర్యము - వీర్యము - తేజస్సు అను ఆరు గుణములను గలవాని భగవచ్ఛబ్దము ప్రయోగింపబడును. బ్రహ్మ శబ్దము వలెనే భగవచ్ఛబ్దము కూడ సర్వేశ్వరుని యందే ముఖ్యముగా వర్తించును, అని శ్రీభాష్యమందు నిష్కర్షించియుండగా శ్రీభాష్యకారులను భగవచ్ఛబ్దముతో వ్యపదేశించుట యెట్లు, అనగా, "సాక్షాన్నారాయణో దేవః కృత్వా మర్త్యమయీం తనుమ్। మగ్నానుద్ధరతే లోకాన్ కారుణ్యాత్ శాస్త్రపాణినా॥" అను రీతిగా సాక్షాత్ వ్యక్త్యవతారమనియే భావింపబడుచున్న వారు విషయమున భగవచ్ఛబ్దమును ప్రయోగించుట లోపమేమియు లేదు, అనవచ్చును.

(అస్య) "యత్తదోర్నిత్యసంబంధః" అనునట్లు యచ్ఛబ్దమును ప్రయోగించినచో తచ్ఛబ్దమును కూడ ప్రయోగింపవలసియుండగా, అట్లుగాక 'అస్య' అని విదంశ

ము పోతనే చెప్పుట యేమనినచో? "ఇదము: ప్రత్యక్షగతమే — ~~అదసస్తు విప్రకృష్టం~~ తదితి పరోక్షే విజానీయాత్" అనునది శాస్త్రజ్ఞ సమయము కనుక పరోక్షవస్తు వైన ~~వస్తు~~ తచ్ఛబ్దమును కాక ప్రత్యక్ష విషయమైన ఇదం శబ్ద ప్రయోగమేమి యనుచో స్వామి సన్నిధిలోనున్నారుగదా! " కాంచీపురమునందు శ్రీ శైలపూర్ణ, యోగ్యుల కరం మహనీయులైన వారితో, ఉపదేశించిన ముక్తిలోకమును, తరాసు, యతిరాజ! శ్రీ శైలపూర్ణ" అను ఆ ప్రసాదమూర్తులు చిత్తమునకు స్వాంతత్వమునకు నిరంతరముగా సాక్షాత్కార గోచరమై యున్నందువలన, తచ్ఛబ్దముతో చెప్పబడక ఇదం శబ్దమే ప్రయోగింపబడుట యుక్తము.

(వైష్ణవ సంధ్య) అనువృత్తి ప్రసన్నాచార్యులు, అనియు కృపామాత్ర ప్రసన్నాచార్యులనియు ఆచార్యులలో రెండు విధములున్నవి. తిరుక్కోట్టియూర్ నంబి మొదలగువారు పలుతడవలు త్రిప్పి పరీక్షించి యుపదేశించు ఆచార్యులు అనువృత్తి ప్రసన్నాచార్యులు. అట్లుగాక వచ్చినవారిని సరిదిద్ది తమ కృపచేత భావించి శిష్యులను ఉజ్జీవింపజేయువారు కృపామాత్ర ప్రసన్నాచార్యులు. 'ఏరార్ ఎతిరాసర్' అని మణవాళ మామునులు ఉపదేశరత్నమాలై ప్రబంధమున అనుగ్రహించినట్లు తెలుపు కొని ఉపదేశించునట్లు చేసియు, పలుతడవలు తాము తిరుక్కోట్టియూర్ నంబిని అనువర్తించి అనుగ్రహింపజేసికొనిన పరమార్థమును సమస్తజనులకు చేరి యుపదేశించి సకలోపాయశూన్యులనుగా చేసియు, అట్టియుంచినవారి దుర్గతిని చూచి చూచి యుపదేశించినవారు స్వామి ఎమ్బెరుమానారులు. ఇట్టి రామానుజుల దయాళుత్వము (ఉపదేశరత్నమాల) తల్లి తనబాలుర తాను తినుటకు తిన్నవి స్నానములందు నంబిన విధముగ శ్రీపాదద్వయము మందు శిరము వంచి యుండియుండుట కదా మనకు తగినది! అట్టి చరణయుగళము శరణముగా ప్రపత్తి చేయుట యుక్త సమ్మతము.

త్రైవిద్య వృద్ధ జన మూర్ధ విభూషణం యత్
సంపచ్చ సాత్త్విక జనస్య యదేవ నిత్యమ్।
యద్వా శరణ్య మశరణ్య జనస్య పుణ్యం
తత్ సంశ్రయేమ వకులాభరణాంఘ్రి యుగ్మమ్॥ 2.

పదవిభాగము: త్రైవిద్య వృద్ధ జన మూర్ధ విభూషణం, యత్, సంపత్, చ, సాత్త్విక జనస్య, యత్, ఏవ, నిత్యం, యత్, వా, శరణ్యం, అశరణ్య జనస్య, పుణ్యం, తత్, సంశ్రయేమ, వకులాభరణాంఘ్రి యుగ్మమ్.

అర్థము: యత్ = ఏ నమ్మాళ్వారుల శ్రీపాదయుగము, త్రైవిద్య వృద్ధ జన మూర్ధ విభూషణం, త్రైవిద్య వృద్ధ జన = పరమ వైదికుల యొక్క, మూర్ధ = శిరస్సునకు, విభూషణం = అలంకారమై యున్నదో! యత్ ఏవ = ఏ శ్రీపాదయుగము, నిత్యం = సర్వకాలమందును, సాత్త్విక జనస్య = సాత్త్వికులైన ~~జనుల~~, జనులనకు, సంపత్ చ = సకల ఐశ్వర్యమై యున్నదో, యద్వా = ఏ శ్రీపాదముల జంట, అశరణ్య

జనస్య = ఏ యాశ్రయము కూడ లేని జనమునకు, శరణ్యం = రక్షకమై యున్నదో? తత్ = ఆ, పుణ్యం = పరమ పావనమైన, వకుళాభరణాంఘ్రి యుగ్మం = నమ్మాళ్వారుల శ్రీపాదద్వయమును, సంశ్రయేమ = ఆశ్రయింతుము.

ఆకాంక్ష: సంశ్రయేమ = ఆశ్రయింతుము, కే = ఎవరు? వయం = మేము, కిం = దేనిని? వకుళాభరణాంఘ్రియుగ్మం = నమ్మాళ్వారుల శ్రీపాదద్వయమును, వయం అను ప్రథమాంత కర్తృపదము, వకుళాభరణాంఘ్రియుగ్మం అను ద్వితీయాంత కర్మపదము, సంశ్రయేమ అను క్రియాపదము, ఇన్నది నమున కర్తరి ప్రయోగము. వకుళాభరణాంఘ్రియుగ్మం కథంభూతం = నమ్మాళ్వారుల శ్రీపాదద్వయము ఎట్టిది? తత్ పుణ్యం = అది పరమపావనమైనది, పునః కథంభూతం = ఇంకను ఎట్టిది? శరణ్యం = రక్షకమైనది, కస్య = ఎవనికి? అశరణ్యజనస్య = ఏ యాశ్రయము కూడ లేని జనమునకు, పునః కథంభూతం = ఇంకను ఎట్టిది? సంపత్ చ = సకల సంపద్రూపమై యున్నది. కస్య = ఎవనికి? సాత్త్వికజనస్య = సత్త్వగుణ సంపన్నులైన జనమునకు, కదా = ఎప్పుడు? నిత్యం = సర్వకాలము నందును, పునః కథంభూతం = ఇంకను ఎట్టిది? త్రైవిద్యవృద్ధజనమూర్ధవిభూషణం = పరమవైదికుల యొక్క శిరములకు అలంకారమై యున్నది.

శబ్దరూప సమాసములు (త్రైవిద్యవృద్ధ జన మూర్ధ విభూషణం) తిస్రణాం విద్యానాం సమాహారః త్రివిద్యం, త్రివిద్యం అధీతే వేద వా త్రైవిద్యః "తదధీతే తద్వేద" అను పాణిని సూత్రము వలన 'అణ్' ప్రత్యయము వచ్చి, నిష్పన్నమైన పదము. త్రైవిద్యాశ్చ తే వృద్ధాశ్చ త్రైవిద్యవృద్ధాః, విశేషణ పూర్వపద కర్మధారయము. త్రైవిద్యవృద్ధాశ్చ తే జనాః త్రైవిద్యవృద్ధజనాః (వి. పూర్వ) త్రైవిద్యవృద్ధజనానాం మూర్ధానః, త్రైవిద్యవృద్ధజనమూర్ధానః, షష్ఠీ తత్పురుషము. త్రైవిద్యవృద్ధజనమూర్ధ్నాం విభూషణం, త్రైవిద్యవృద్ధజనమూర్ధవిభూషణం, షష్ఠీ తత్పురుషము. విభూషణం, విభూషణే, విభూషణాని, త్రైవిద్య — విభూషణ శబ్దః అకారాంత నపుంసక లింగః ప్రథమైక వచనాంతః. (యత్) యత్, యే, యాని, యచ్ఛబ్దః దకారాంత నపుంసక లింగః ప్రథమైక వచనాంతః. (సంపత్) సంపత్, సంపదౌ, సంపదః, సంపచ్ఛబ్దః దకారాంత స్త్రీలింగః ప్రథమైక వచనాంతః. (చ) అవ్యయము. (సాత్త్విక జనస్య) సాత్త్వికశ్చాసౌ జనశ్చ సాత్త్వికజనః, తస్య సాత్త్వికజనస్య, విశేషణ పూర్వపద కర్మధారయము. జనస్య, జనయోః, జనానాం, సాత్త్వికజనశబ్దః అకారాంతః పుంలింగః షష్ఠ్యేక వచనాంతః. (యదేవ) అవ్యయములు (పుణ్యం) పుణ్యం, పుణ్యే, పుణ్యాని, పుణ్యశబ్దః అకారాంత నపుంసకలింగః ప్రథమైక వచనాంతః. (నిత్యం) అవ్యయము "నిత్యానవరతాజస్రమ్" ఇత్యమరః. (యది వా) అవ్యయములు. (శరణ్యం) శరణే సాధు శరణ్యం, శరణ్యం, శరణ్యే, శరణ్యాని, శరణ్యశబ్దః అకారాంత నపుంసకలింగః ప్రథమైక వచనాంతః. (అశరణ్యజనస్య) న శరణ్యః అశరణ్యః, అశరణ్యశ్చాసౌ జనశ్చ అశరణ్యజనః, తస్య అశరణ్యజనస్య. అశరణ్యజన శబ్దః అకారాంతః పుంలింగః షష్ఠ్యేక వచనాంతః. (తత్) తత్, తే, తాని, తచ్ఛబ్దః దకారాంత నపుంసకలింగః ద్వితీయైక వచనాంతః. (సంశ్రయేమ) సంశ్రయేయం, సంశ్రయేవ, సంశ్రయేమ, సంశ్ర

ప్రాపసర్గపూర్వక శ్రీ.ఞ్- సేవాయాం. ఇత్యస్మాద్ధాతోః పరస్మైపది ఉత్తమ పురుష ఏకవచనాంతరు. (వకుళాభిరామాంఘ్రి యుగళం) వకుళాభిరామస్య అంఘ్రిః వకుళాభిరామాంఘ్రిః, వకుళాభిరామాంఘ్రిః యుగళం, వకుళాభిరామాంఘ్రి యుగళం, యుగళం, యుగళే, యుగళాని, వకుళాభిరామాంఘ్రి యుగళ శబ్దః అకారాంత నపుంసక లింగః ద్వితీయైక వచనాంతః. సంపత్+చ, సంపచ్చ. శ్చుత్వసంధి. యత్+ఏవ, యదేవ, జశ్త్వసంధి. యత్+ఆద్యాత్ జశ్త్వసంధి. వకుళాభిరామ+అంఘ్రి యుగళం, వకుళాభిరామాంఘ్రి యుగళమని, సవర్ణదీర్ఘ సంధి.

ఛందోఽలంకారములు, వసంతతిలకావృత్తము. తగణ-భగణ-జగణ-జగణములు రెండు గురువులు. అనుప్రాసాలంకారము. అంఘ్రియుగ్మము శిరోభూషణముగను, సాధనము, శరణ్యముగను రూపించుట.

భావము: ఇందలి శ్లోకమున తమ ఆచార్యులైన శ్రీమన్నాథమునులను సేవించి, ఆ శ్రీమన్నాథమునులు పరాంకుశభక్తులై యుద్భవించిన వారగుటవలన ఆ నమ్మాళ్వారును ప్రతింపనిబంధనాథమునుల హృదయమునకు ఆనందము కలుగదనియు అట్లు సంగ్రహించి కూడ, "మాతా పితా యువతయః" ఇత్యాది శ్లోకమునందు నమ్మాళ్వారుల శ్రీపాదములను సేవించియు సర్వస్వముగ ప్రతిపాదించినట్లు, అట్లు సేవించక సర్వస్వమని శ్రీపాదములను ఆశ్రయించినచో ఆకార త్రయమును గ్రహించుట పొందుట దుర్లభమను కలవను, ఈ శ్లోకము నందు ప్రత్యేకముగ నమ్మాళ్వారును ప్రార్థించి సేవించుచున్నారు.

పొగడపూమాలచే నిరూపకముగా కలవారు గానున్న నమ్మాళ్వారు శ్రీపాదయుగ్మమును ఆశ్రయించుచున్నారు. ఆ నమ్మాళ్వారు శ్రీపాదయుగ్మము ఎట్టిదియనగా, కొన్ని విశేషణములతో ఆ శ్రీపాదద్వయము అతిశయమును ప్రకాశింపజేయుచున్నారు, త్రైవిద్యవృద్ధజనుల శిరస్సులకు అలంకారము. ఇవి మధురకవి ఆళ్వారు వంటి వారు త్రైవిద్యవృద్ధులు. అట్టి వారి శిరస్సులకు అలంకారము నమ్మాళ్వారు శ్రీపాదద్వయము యగుచున్నది. ఋగ్యజుస్సామవేదములనెడి వేదవిద్యాత్రయమునందు సమర్థులైన వారు త్రైవిద్యులు అనబడుదురు. కొల్లార్ తమ గురువు నమ్మాళ్వారు తప్ప వేరొక దైవము త్రైయుల్లా వచనెడి యాదు ను తెలిసినవారైనాను బంధములను నాల్గువేదములను అంతయును తెలిసినవారిని వంటి వారను చెప్పగా వలయును

మాతులు, సంపదగా తలచు వస్తువులు వస్తుస్థితిలో విపత్తుగానే యుండునవి. ఉభయవిభూతియు ఆళ్వార్ శ్రీపాదములందు ప్రావణ్యము గలవారికి స్వవశి. ఉభయవిభూతియు ఆధీనముగానుండును "మాతా పితా — మదన్వయానాం" అని అనుగ్రహించిన ఆ సాత్త్విక జనము, అనుట. నిత్యము అనగా ఈ విభూతిలో దాసవంటి వారికే యుక్తం ప్రవహించు కాలములో ప్రవాహము లేకుండ గల కాలములో ఆ విభూతియందు సర్వకాలమందును అని భావము. "అత్ర పరత్ర చాపి నిత్యం యదీయ చరణౌ శరణం మదీయం" అను వచనం.

అనాదులకు ఆశ్రయమై యుండును ఆళ్వార్ శ్రీపాదములు. సర్వస్వము [illegible]

నిగూఢ తత్త్వమును తెలిసికొని శాస్త్రాల్లో ప్రతిపాదించుటకు, అనేకులను కల్యాణ కోట్లను ఇచ్చిన వారిని చెప్పి, ఉపదేశించి సంరక్షించిన ఆళ్వారు వారికి అభివందనము!

"పునాతి ఇతి పుణ్యాః" పవిత్ర పావనము అని అర్థము. సకలాత్మలను జ్ఞానాదులను ఆళ్ళించి పరిశుద్ధము చేయగలిగిన నమ్మాళ్వారు శ్రీపాదములు 'పుణ్యాంభోజ వనం' అని యతిరాజులను అనుటవలన అందమైన శ్రీపాదములు, అనుభవించునవి కలవు పావనము అనునది సరసము. కనుక అట్టి ఆళ్వారు శ్రీపాదములను సేవించవలె అని చెప్పబడినది.

> భక్తిప్రభావ భవ దద్భుత భావ బంధ
> సంధుక్షిత ప్రణయ సార రసౌఘ పూర్ణః ।
> వేదార్థ రత్ననిధి రచ్యుత దివ్య ధామ
> జీయాత్ పరాంకుశ పయోధి రసీమ భూమా ॥ 3.

పదవిభాగము:- భక్తి ప్రభావ భవ దద్భుత భావబంధ సంధుక్షిత ప్రణయ సార రసౌఘ పూర్ణః । వేదార్థ రత్ననిధిః, అచ్యుత దివ్యధామ, జీయాత్, పరాంకుశ పయోధిః, అసీమ భూమా.

అర్థము:- భక్తిప్రభావ --- పూర్ణః, భక్తి ప్రభావ = భక్తియొక్క ప్రభావము చేత, భవత్ = జన్మించిన, అద్భుత = ఆశ్చర్యమైన, భావబంధ = అభిప్రాయ విశేషముల చేత, సంధుక్షిత = పెంచబడిన, ప్రణయసార = సారభూతమైన ప్రణయము అనెడి, రసౌఘ = రసముయొక్క ప్రవాహముతో (నవరస సముదాయముతో) పూర్ణః = నిండినదియు, వేదార్థ రత్ననిధిః = వేదముల అర్థములనెడి రత్నముల నిధిగాను, అచ్యుత దివ్యధామ = సర్వేశ్వరునికి దివ్యమైన స్థానముగను, అసీమ భూమా = కొలతలేని గొప్పతనము కలదిగాను ఉన్న, పరాంకుశ పయోధిః = నమ్మాళ్వార్ అను సముద్రము, జీయాత్ = జయించును గాక! (చిర కాలము నెలకొనును గాక!)

అన్వయము:- జీయాత్ = జయించును గాక! కః = ఏది? పరాంకుశ పయోధిః = నమ్మాళ్వార్ అను సముద్రము. పరాంకుశ పయోధిః అను ప్రథమాంత కర్తృపదము, జీయాత్ అను క్రియాపదము ఉన్నందున అకర్మక కర్తరి ప్రయోగము. పరాంకుశ పయోధిః కథంభూతః = నమ్మాళ్వార్ అను సముద్రము ఎట్టిది? అసీమ భూమా = కొలతలేని గొప్పతనము కలది. పునః కథంభూతః = ఇంకను ఎట్టిది? అచ్యుత దివ్యధామ = సర్వేశ్వరునికి దివ్య స్థానమైనది. పునః కథంభూతః = ఇంకను ఎట్టిది? వేదార్థ రత్ననిధిః = వేదములనెడి నవరత్నములకు నిధి యైనది. పునః కథంభూతః = ఇంకను ఎట్టిది? భక్తిప్రభావ భవదద్భుత భావబంధ సంధుక్షిత ప్రణయసార రసౌఘ పూర్ణః = భక్తి యొక్క ప్రభావము చేత జన్మించిన ఆశ్చర్యమైన అభిప్రాయ విశేషముల చేత పెంచబడిన సారభూతమైన ప్రణయ రసప్రవాహముతో (నవరస సముదాయముతో) నిండినది.

వ్యుత్పత్తి సమాసములు:- (భక్తి ప్రభావ --- పూర్ణః) భక్తేః ప్రభావః, భక్తిప్రభా

ము, భక్తిప్రభావ భవనస్య అద్భుత భావ బంధస్య, భక్తి --- భావ బంధః, విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము. భావస్య బంధః. భావబంధః, షష్ఠీ తత్పురుష సమాసము. అద్భుతస్య భావ బంధస్య. అద్భుత భావ బంధః. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము. భక్తి— భావబంధైః సంధుక్షితః. భక్తి— భావబంధ సంధుక్షితః, తృతీయా తత్పురుష సమాసము. భక్తి— సంధుక్షితస్య సార ప్రణయ సారస్య, భక్తి --- సంధుక్షిత ప్రణయసారః. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము. రసస్య ఓఘః. రసౌఘః, షష్ఠీ తత్పురుష సమాసము. భక్తి— ప్రణయసారస్య రసౌఘః, భక్తిప్రభావ — రసౌఘః, షష్ఠీ తత్పురుష సమాసము. భక్తిప్రభావ --- రసౌఘేన పూర్ణః. భక్తిప్రభావ భవనద్భుత భావబంధ సంధుక్షిత ప్రణయసార రసౌఘ పూర్ణః. తృతీయా తత్పురుష సమాసము. పూర్ణః, పూర్ణౌ, పూర్ణాః. భక్తిప్రభావ ... పూర్ణ శబ్దః అకారాంతః పుంలింగః ప్రథమైక వచనాంతః. (వేదార్థ రత్న నిధిః) వేదానాం అర్థాః, వేదార్థాః, షష్ఠీ తత్పురుష సము. వేదార్థాః ఏవ రత్నాని. వేదార్థ రత్నాని. అవధారణా పూర్వపద కర్మధారయ సమాసము. వే[struck out]దార్థ రత్నానాం నిధిః. వేదార్థ రత్న నిధిః. షష్ఠీ తత్పురుష సమాసము నిధిః, నిధీ, నిధయః, వేదార్థ రత్న నిధి శబ్దః ఇకారాంతః పుంలింగః ప్రథమైక వచనాంతః. (అచ్యుత దివ్యధామ) దివ్యం చ తత్ ధామ చ. దివ్యధామ. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము. అచ్యుతస్య దివ్యధామ. అచ్యుత దివ్యధామ. షష్ఠీ తత్పురుష సమాసము. (జీయాత్) జీయాత్, జీయాస్తాం, జీయాసుః. జి. జయే. ఆశీర్లిఙ్లకారః పరస్మైపద ఆశీర్లింగి ప్రథమ పురుషైక వచనాంతః (పరాంకుశ పయోధిః) పరాంకుశః ఏవ పయోధిః పరాంకుశ పయోధిః. అవధారణా పూర్వపద కర్మధారయ సమాసము పయోధిః పయోధీ, పయోధయః. పరాంకుశ పయోధి శబ్దః ఇకారాంతః పుంలింగః ప్రథమైక వచనాంతః. (అసీమ భూమా) న విద్యతే సీమా యస్యసః అసీమః, (అసీమః భావః భూమా) అసీమః భూమా యస్యసః అసీమభూమా, షష్ఠీ బహువ్రీహి. అసీమ భూమా, అసీమ భూమానౌ, అసీమ భూమానః. అసీమ భూమన్ శబ్దః నకారాంతః పుంలింగః ప్రథమైక వచనాంతః. రస+ఓఘః, రసౌఘః వృద్ధి సంధి.

ఛందోఽలంకారములు. వసంతతిలకా వృత్తము. త గణ- భ గణ- జ గణ- జ గణ- రెండు గురువులు. రూపకాలంకారము. నమ్మాళ్వార్ పాలసముద్రముగా రూపింపబడినారు. అందు ప్రణయసార రసౌఘ ప్రవాహములు నిండి[struck out]యున్నవి వేదార్థములే నవరత్నములు. వానికి నిధి. పాలసముద్రమున శేషశాయి యుండును. నమ్మాళ్వారునందు సర్వేశ్వరుడున్నాడు. క్షీరసాగరము అంతము లేనిది. నమ్మాళ్వారు కూడ అంతములేని మహిమగలవారు.

భావము. ఈ శ్లోకములో నమ్మాళ్వారుకు మంగళాశాసనము చేయుచున్నారు. ఆళ్వారును పాలసముద్రమునుగా రూపణము చేసి చెప్పుచున్నారు. అందుకు తగిన ఔపమ్యములను నాల్గు విశేషణములతో నిరూపించుచున్నారు. సముద్రము రసౌఘ శబ్దవాచ్యమైన జలప్రవాహముతో పరిపూర్ణమైయుండును. ఆళ్వారు శృంగార-వీర-కరుణ-అద్భుత-హాస్య-భయానక-[illegible]

భక్తి-రసములతో పరిపూర్ణములై యున్నవి. ఇట్టి రసవిశేషములు ఆళ్వారులందు ఉండుటకు కారణమేమి యనగా - విలక్షణమైన భక్తి విశేషములతో అద్భుతమైన భావబంధము ఏర్పడి ఆ భావబంధములు నానారసపరిపాకములై వెలయుచు న్నారు.

ఆళ్వారుల యొక్క భక్తికి సాటి యేదియును లేదు. ఆ భక్తి, మొదట సముద్రము వలె ఉండి, పిదప, భూమియు, సముద్రము లేదను, ఆకాశకాలములను మించిన పెద్దదై, అనంతరము, తత్త్వత్రయమును కబళించునట్లుగా, ఇట్లు పైపైన పెరిగి పోవుచున్న భక్తి యొక్క ప్రభావముచేత, కలిగిన అద్భుతమైన భావ బంధములచేత, వింత యున్నది గదా. ఆ భక్తియే, శృంగార ప్రధానమై పరిణమించి, నాయికా భావముగను, మాతృభావముగను, సఖీ భావముగను మారుచుం డుట వలన పలువిధములైన అపూర్వ భావబంధములను కలుగజేసి యుం డును. ఆ భావము, ఆ భావ బంధములు ప్రణయ రసమును పెంచుచుండును.

"ఉయర్వఱ వుయర్నలమ్" "వీడుమిన్ ముఱ్ఱవుమ్" "పత్తుడై యడియవర్ కెళియవన్" "పిఱవిత్తుయరఱ" "పొరుమానీళ్ పడై" మొదలైన తిరువాయ్ మొழிలందు సాధారణ భక్తిరసము కన్పించునే గాని, ప్రణయ రసము కన్పించదు గదా! "అంజిఱైయ మడనారాయ్" "మిన్నిడై మడవార్గళ్" "వేయ్ మరు తోళిణై" మొదలైన తిరువాయ్ మొழிలందే అద్భుత భావబంధ సంధుక్షిత ప్రణయ సారము కన్పించును. ఇట్టి ప్రణయరసము ఉపనిషత్తులు వేదములు మొదలగు శ్రీసూక్తులందు నవ రసములను చూపని యుండును గదా! నవరసములలో శృంగారము - వీరము - కరు ణము - అద్భుతము - భయానకము - శాంతము (భక్తి) అను ఈ రసములు ఒక్కొక్క తిరువాయ్ మొழிలలో ప్రధానముగా నిబిడియుండును. మిగిలిన హాస్య-బీభ త్స-రౌద్ర రసములు ఒక్కొక్క స్థలములలో గూఢముగా నుండి కొంచెము కొంచెము తలచూపి యుండును. "వీడుమిన్ ముఱ్ఱవుమ్" "శార్వదవనై యిరాన్" "కణ్ణన్ కళల్" మొదలైన తిరువాయ్ మొழிలలో భక్తిరసము తల యెత్తి యుం డును. "మిన్నిడై మడవార్గళ్" "నజ్ఞ్లా వరవళై" "వేయ్ మరు తోళిణై" మొ దలైన తిరువాయ్ మొழிలలో శృంగారరసము తలయెత్తి యుండును. "మా యా వామననే" "పుగళ్ నల్లొరువన్" "నలంద వమ్ శెల్వముమ్" మొదలైన తిరు వాయ్ మొழிలలో అద్భుత రసము "ఉళ్ళెలామ్ ఉరుగి వరాలో" ఇత్యాదులలో భయా నక రసము "ఊరెల్లామ్ తుంజి" "వాయుం తిరై యుగళుమ్" "ఆడియాడి యగ ఙ్కరైన్దు" ఇత్యాదులలో కరుణరసము "కురవై యాయ్చ్చియరోడు కోత్త దుమ్" "తిన్నిరుళ్ వైలులసుమ్" ఇత్యాదులలో వీరరసము. ఇట్లు నానారసము లు చూపిన శ్రీసూక్తి గానములను, అనుగ్రహించుట ద్వారా ఆళ్వార్, రసపరి పూర్ణులై యుందురు.

సముద్రము రత్నాకరమనుటవలన రత్నములకు నెలవై యుండును. పరాం కుశ పయోధియు అట్లే యుండును. సముద్రము వంటి వేదశాస్త్రములలో అల్పా రము-సారము- సారతరము అను ఉన్న అర్థములు గాక, సారతమములై యున్న అర్థములే రత్నములు. "త్రైవిద్యావృద్ధ జుష్టా వేదాః" "అత్యల్ప అర్థములు కలిసి

యున్న వేదములు, సత్వ రజస్తమో గుణములనెడి మూడు గుణములందును మునిగియున్నవారికి అపేక్షితములైన విషయములనన్నియు తెలుపునవి గదా వేదములు! "[illegible]" అన్నట్లు సారవములైన భావములే తప్ప వేరొకటి అవకాశము లేనందువలన అన్నియును నవ్యములైనవిశేషములతో కూడియుండును. అట్టి రత్నములకు నిధియైయున్నవారు సర్వజ్ఞులు.

సముద్రము సర్వజ్ఞునికి దివ్యాలయమై యుండును. అట్లుగాక అప్పే యుండును. "[illegible]" కాక ఏపాటను, "తెల్లనైతియుండి విడువక కరియుండి ఆళ్వారులు [illegible]" సుకృతగము "[illegible]" అన్నట్లు ఆళ్వారు సర్వజ్ఞునికి నిత్యనికేతనమై యున్నారు గదా! "ఇవ్వైయు మనైయు ఉయిరుమ్ వైయు [illegible]" తరువాత తెలుపబడు కాలుంపుమును విశదముగా బోధించును.

'భూమా' అనగా బృహత్త్వము. "బృహత్త్వాచ్చ స్వరూపేణ గుణైశ్చ యదనవధికాతిశయః సోఽస్య" శ్రీభాష్యమందు అనుగ్రహించిన విధముగా, ఆకారము వలనను గుణముల వలనను రెండువిధములుగా బృహత్త్వముండును. పెద్దకొండ - పెద్దకోట - పెద్ద తిరుమాళిగ, అనునవి ఆకారముచేత పెద్దవి. (బృహత్త్వము గలవి) పెద్దమనుష్యులు అనికొందరని చెప్పుదుము. వారు గుణములచేత పెద్దవారని భావము. కనుక ఆకారము వలన పెద్దతనము సముద్రమునకు కలిగినట్లు ఆళ్వారుకు గుణముల వలన పెద్దతనము స్వామి "[illegible]" అనువిధముగ ముదితల్లు కనపడిన మొక దయాగుణము యొక్క పెద్దతనము ఆళ్వారుకు చాలినది. కనుక నాల్గు విశేషణముల వలన సర్వజ్ఞునకును సముద్రమునకును సామ్యము నిరూపింపబడినది. ఇట్టి పరాంకుశయోగి 'విష్ణోః ప్రభుమునకు' యుగా వర్ణిల్లవలయును. అని భావము.

యన్నామగానాయ మహాన్తే జగతాం భవన్తి
త్రైవిష్టపాన్యపి పదాని యదాశ్రయాణి।
వందామహే సరసిజేక్షణ మద్వితీయం
వేదాంతవేద్య మనిదం ప్రథమం మహస్తత్ ॥ 4.

పదవిభాగము: యత్, నామగానాయ, మహాన్తే, జగతాం, భవన్తి, త్రైవిష్టపాని, అపి, పదాని, యత్, ఆశ్రయాణి, వందామహే, సరసిజేక్షణం, అద్వితీయం, వేదాంతవేద్యం, అనిదం, ప్రథమం, మహః, తత్.

అర్థము: యత్ = భగవంతుడు అను తేజస్సును, జగతాం = లోకములు ...

స్థలో॥ త్రైవిష్టపాని = ముల్లోకములందును గల, పదాని = స్థాన విశేషములన్ని యును, యత్ ఆశ్రయాణి = ఏతేజస్సను ఆధారముగా గలవియో, తత్ = అట్టిది యును, సరసిజక్షేత్రం = తామరలవంటి కన్నులను గలదియు, అద్వితీయం = సాటి లేనిదియు, వేదాంతవేద్యం = ఉపనిషత్తులచేత తెలిసికొనదగినదియు, అనిదం ప్రథమం = అనాది సిద్ధమైన, మహః = తేజస్సును, వందారవః = స్తుతించుచుందుము.

అన్వయః: వందారవః = స్తుతించువారము. కే = ఎవరు? వయం = మేము. కిం = దేనిని? మహః = తేజస్సును. వయం, అను ప్రథమాంత కర్తృపదము, మహః, అను ద్వితీయాంత కర్మపదము, వందారవః, అను క్రియాపదము. ఇట్లు అనుక్త సకర్మక కర్తరి ప్రయోగము. మహః కథంభూతం = తేజస్సు ఎట్టిది? అనిదం ప్రథమం = అనాదిసిద్ధమైనది. పునః కథంభూతం = ఇంకను ఎట్టిది? వేదాంతవేద్యం = ఉపనిషత్తులచేత తెలిసికొన దగినది. పునః కథంభూతం = ఇంకను ఎట్టిది? అద్వితీయం = సాటి లేనిది. పునః కథంభూతం = ఇంకను ఎట్టిది? సరసిజక్షేత్రం = తామరలవంటి కన్నులను గలది. పునః కథంభూతం = ఇంకను ఎట్టిది? తత్ = అట్టిది. యత్ కిం = ఏమి? ఏవి? అపి ప్రాయపదంబులన్నియు జగతాం = ముల్లోకములందు లోకములలో ముఖ్యమైనవి అపి ప్రాయపదములన్నియు. పునః కిం = ఇంకను ఏమి? త్రైవిష్టపాని పదాని యదాశ్రయాణి = ముల్లోకములందు గల స్థానవిశేషములన్నియు ఏతేజస్సును ఆధారముగా గలవియో తత్ = అట్టి తేజస్సు.

శబ్దరూప సమాసములు :- (యత్) యత్, యే, యాని. యత్ శబ్దః దకారాంత నపుంసకలింగః ప్రథమైకవచనాంతః. (మంగళాయ) మంగళాయ, మంగళాభ్యాం, మంగళేభ్యః, మంగళ శబ్దః అకారాంత నపుంసకలింగః చతుర్థ్యేకవచనాంతః. (మహతే) మహతే, మహద్భ్యాం, మహద్భ్యః. మహత్ శబ్దః తకారాంత నపుంసకలింగః చతుర్థ్యేకవచనాంతః. (జగతాం) జగతః, జగతోః, జగతాం. జగత్ శబ్దః తకారాంత నపుంసకలింగః షష్ఠీ బహువచనాంతః. (ఉశంతి) వష్టి - ఉష్టః - ఉశంతి. వశ - కాంతౌ, ఇత్యస్మాద్ధాతోః పరస్మైపది లట్ ప్రథమపురుష బహువచనాంతః. (త్రైవిష్టపాని) త్రయాణాం విష్టపానాం సమాహారః త్రివిష్టపం. సమాహార ద్విగుః. త్రివిష్టప సంబంధీని త్రైవిష్టపాని. త్రైవిష్టపం, త్రైవిష్టపే, త్రైవిష్టపాని. త్రైవిష్టప శబ్దః అకారాంత నపుంసకలింగః ప్రథమా బహువచనాంతః. (పదాని) పదం, పదే, పదాని. పద శబ్దః అకారాంత నపుంసకలింగః ప్రథమా బహువచనాంతః. "త్రిష్వథో జగతీ లోకో విష్టపం భువనం జగత్" ఇత్యమరః. (అపి) అవ్యయము (యదాశ్రయాణి) యత్ ఆశ్రయః యేషాం తాని యదాశ్రయాణి. షష్ఠీ బహువ్రీహి. యదాశ్రయం, యదాశ్రయే, యదాశ్రయాణి. యదాశ్రయ శబ్దః అకారాంత నపుంసకలింగః ప్రథమా బహువచనాంతః. (వందారవః) వందారుః, వందారవౌ, వందారవః. వది - అభివాదన స్తుత్యోః ఇత్యస్మాద్ధాతోః ఆత్మనేపది లట్ - ఉత్తమపురుష బహువచనాంతః. (సరసిజేక్షణం) స [illegible]

తత్) సరసిజేక్షణం. షష్ఠీ బహువ్రీహి. సరసిజేక్షణం, సరసిజేక్షణే, సరసిజేక్షణాని, సరసిజేక్షణ శబ్దః అకారాంతః నపుంసకలింగః ద్వితీయా విభక్తి ఏకవచనాంతః (అద్వితీయం) అవిద్యమానం ద్వితీయం యస్య తత్ అద్వితీయం, తం. అద్వితీయమ్ నఞ్ బహువ్రీహి. అద్వితీయం, అద్వితీయే, అద్వితీయాని. అద్వితీయం శబ్దః అకారాంతః నపుంసకలింగః ద్వితీయా విభక్తి ఏకవచనాంతః. (వేదాంత వేద్యం) వేదాంతైః వేద్యం వేదాంతవేద్యం తం. వేదాంతవేద్యమ్. వేదాంతవేద్యం, వేదాంతవేద్యే, వేదాంతవేద్యాని, వేదాంతవేద్య శబ్దః అకారాంతః నపుంసకలింగః ద్వితీయా విభక్తి ఏకవచనాంతః, తృతీయా తత్పురుషః (ఇదం ప్రథమం) ఇదం ప్రథమం నభవతీతి ఇదంప్రథమమ్, తం. ఇదంప్రథమం, ఇదంప్రథమే, ఇదంప్రథమాని. ఇదంప్రథమ శబ్దః అకారాంత నపుంసకలింగః ద్వితీయా విభక్తి ఏకవచనాంతః, (మహః) మహః, మహసీ, మహాంసి. మహః శబ్దః సకారాంత నపుంసకలింగః ద్వితీయా విభక్తి ఏకవచనాంతః. ॥ మహా మస్తు తత్వ తేజస్తత్త్వమస్తు. (తత్) తత్, తే, తాని, తచ్ఛబ్దః దకారాంత నపుంసకలింగః ద్వితీయా విభక్తి ఏకవచనాంతః. యత్ + మంగళాయ, యన్మంగళాయ. అనునాసిక సంధి. త్రివిష్టపానీ + ఏక, త్రివిష్టపానేక, యణాదేశ సంధి. యశోధి ఆశ్రయాణి. యశోధ్యాశ్రయాణి. యణ్ సంధి. సరసిజ + ఈక్షణం, సరసిజేక్షణము, గుణసంధి. మహః + తత్, మహస్తత్. సకార సంధి.

ఛందోఽలంకారములు: వసంతతిలకావృత్తము త,భ,జ,జ,గగ: ఇది లక్షణము. శబ్దాలంకారము. స్వభావోక్త్యలంకారము ఉన్నవి. యశ్యాంగనాయనుగ తాం ఉదంచ త్రైవిష్టపాని పదాని యశోధ్యాశ్రయాణి. శబ్దాలంకారము శ్లోకము అంతను ఉపమాత్య న్యాయము వర్ణితమై నదిగాన స్వభావోక్తి. లక్షణము: నేటి స్వభావ వాస్తవ వర్ణనం వేయబడినది. "స్వభావోక్తి: స్వభావస్య జాత్యాదిస్థస్య వర్ణనమ్॥"

భావము: ఈ శ్లోకము నుండి సర్వేశ్వరుని స్తుతింప నారంభించినారు. తేజస్సు అనునది మంగళప్రదమగును దాని గలవాడు సర్వేశ్వరుడు, అని చెందుటగా చెప్పుట కాక, తేజస్తత్త్వమే సర్వేశ్వరుడు, అని అద్వైతమును చెప్పవచ్చునా కదా సర్వేశ్వరుని తెలియవలెనను యున్నది! అందువలన ఉపనిషత్తులు సర్వేశ్వరుని తేజస్సుగా అభ్యసించి కీర్తించుచున్నారు. ఏ తేజస్సు, సకల లోకములకును మంగళప్రదమై యున్నదో? త్రైలోక్యమందును గల సకల స్థానములును ఏ తేజస్సును ఆధారముగా గలిగి నిలచియున్నవో? ఏ తేజస్సు, తామరల వంటి కన్నులు గలది గను తేదాంతములను బట్టియే తెలిసికొనదగినదై, సాటియు అధికము లైన వస్తువు లనుకొంత లేనిదైనదియు లేనిదియో వాడగునది దాని తేజస్సును స్తుతించుచున్నారు. అను చున్నారు. 'ఇదం' అను ధాతువును వేదమందు తప్ప లోకమందు ప్రయోగింపరాదు. అను, అను ... కవులు పెక్కుడు ప్రయోగించుచునే యున్నారు. 'ఇదంప్ర

"యమ" అనగా, అనాదిసిద్ధము అన్నట్లు. "ఏకం విశ్వస్య" అనెడి శ్రుతియందు 'ఖ్యాతం' అనుదానిని చెప్పినట్లైనది.

పీతాంబరం వరద శీతల దృష్టిపాతం
ఆజానులంబి భుజ మాయత కర్ణపాశమ్।
తన్మేఘ మేచక ముదగ్ర విశాల వక్షో
లక్ష్మీధరం కిమపి వస్తు మమావిరస్తు ॥ ౯.

పదవిభాగము. పీతాంబరం, వరద శీతల దృష్టిపాతం, ఆజానులంబి భుజం, ఆయత కర్ణపాశం, తత్, మేఘ మేచకం, ఉదగ్ర విశాల వక్షః, లక్ష్మీధరం, కిం, అపి, వస్తు, మమ, ఆవిరస్తు.

